కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శనివారం 02, సెప్టెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి
- ఇల్లందు పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం


2 లో




## నేడే చెన్నై షాపింగ్ మాల్
# గ్రాండ్ ఓపెనింగ్

- ఖమ్మంలో వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం
- ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతిశెట్టి, మంత్రి అజయ్ కుమార్, పలువురు ప్రముఖులు

2 లో






# నేడే చెన్నై షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

- ఖమ్మం గుమ్మంలో వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం..
- ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ పలువురు ప్రముఖులు రాక




**ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 1, కెరటం న్యూస్**

ఖమ్మం గుమ్మం నా అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం నేడు ప్రారంభానికి సిద్ధమైంది. ఖమ్మం బైపాస్ రోడ్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో అధునాతన హంగులతో నిర్మించిన ది చెన్నై షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం కానుంది. ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా 17 వ షోరూం ఆవిష్కృతం కానుంది. విశాలమైన పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, సరికొత్త డిజైన్లతో మగువల మనసు దోచే పట్టు ఫ్యాన్సీ, కిడ్స్, మెన్స్ వేర్, సరి కొత్త డిజైన్లతో రూపొందించిన జ్యుయలరీ అతి తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమానికి ది చెన్నై షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మర్రి శశిధర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం మేయర్ పూనుకోలు నీరజ పలువురు నగర ప్రముఖులు, తదితరులు హాజరుకానున్నారు. ఖమ్మంలో అంగరంగ వైభవంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుక శనివారం అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ ప్రారంభ వేడుకకు అందరూ ఆహ్వానితులే. ఆదరించండి వస్త్ర, ఆభరణాలు కొనుగోలు చేయండి.



# కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి
- ఇల్లందు పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తెలంగాణలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఇదే మనందరి లక్ష్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యతో కలిసి శుక్రవారం పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

# సేవకు చిరునామ



- నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు ప్రశంచనీయం
- నామకు అండగా నిలవాలి
- నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మారావుపేటలో అటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీలో పలువురు వక్తలు

**ఏన్కూరు, కెరటం న్యూస్**

సేవకు చిరునామా నామ ముత్తయ్య ట్రస్ట్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏన్కూరు మండలం తిమ్మారావుపేట ఆటో అడ్డాలో శుక్రవారం తిమ్మారావుపేట, లచ్చగూడెం, రాయమాదారం, రాజు లింగాల ఆటో అడ్డాలకు చెందిన ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ మండల నాయకుల భాగస్వామ్యంతో ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో నామ ముత్తయ్య ట్రస్ట్ దిట్టా అని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద వర్గాలకు విభిన్న రూపాల్లో పెద్ద ఎత్తున సేవలందిస్తూ , ఎంపీ నామ నాగేశ్వరరావు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఎంపీ నామ ఒక వైపు ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తూ మరో వైపు తన తండ్రి పేరు మీద ట్రస్ట్ పెట్టి, పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత నామాది అన్నారు. సాయం కావాలని కోరితే చాలు నామ వెంటనే స్పందిస్తారని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంపీ నామ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను, నామను మంచి మెజార్టీ తో గెలిపించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ ఏన్కూరు మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, తిమ్మరావుపేట, గార్లోడ్డు , సూర్యతండా సర్పంచ్ లు ఆరెం సుహాసిని, భూక్యా కాంతి బాలాజీ, బాణోత్ ఘంచి వీరూ నాయక్ , తిమ్మారావుపేట రైతు వేదిక కో ఆర్డినేటర్ యలమద్ది జనార్ధన్ , నామ సేవా సమితి బాధ్యులు చీకటి రాంబాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలునాయక్, తిమ్మారావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు కె. వీరబ్రహ్మం, మండల నాయకులు తురకా నర్సింహారావు, కోలా గోపీనాథ్ , సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ ఇసనపల్లి నాగేశ్వరరావు, అడ్డా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీను (లచ్చగూడెం), దామెర్ల వీరయ్య ( తిమ్మారావుపేట), ఆటో యూనియన్ నాయకులు పసుపులేటి హరి, ఆరెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం ప్రభుత్వాస్పత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్‌గా రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి ఇన్చార్జి సూపరిం టెండెంట్ డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ ను నియమిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. గతంలో సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహించిన డా. వెంకటేశ్వర్లు స్థానంలో డా. రాజశేఖర్ గౌడ్ ను ఇంచార్జీ గా నియమించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వృత్తిరీత్యా నిబద్ధత కలిగిన వ్యక్తిగా, సీనియర్ గా ఉండటంతో డా.రాజశేఖర్ గౌడ్ కు ప్రభుత్వం సూపరింటెండెంట్ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా కేశగాని రాజశే ఖర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చేలా పని చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని చెప్పారు. కాగా తెలంగాణ ఉద్యమ సమయంలో డా.రాజశేఖర్ గౌడ్ తన వంతుగా పాల్గొన్నారు. కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేసిన నాడు ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం కోసం ఉంచినప్పుడు డా. రాజశేఖర్ గౌడ్ తన వైద్య సేవలు అందించారనే టాక్ ఉంది.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే
- దొబ్బల సౌజన్య, చర్ల పద్మ
- 8వ డివిజన్‌లో తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహిమ జావేద్ తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో వైయస్సార్ కాలనీ డివిజన్లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరగబడదాం తరిమి కొడదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ... బీఆర్ఎస్, బిజెపి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి తిరిగి ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను నెరవేర్చలేని పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సృష్టించిన సంపదతో నేడు బిఆర్ఎస్ బిజెపిలు జల్సాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల సొమ్మును బినామీలకు కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని కర్ణాటకలో వంద రోజుల్లోనే ప్రతి హామీని నెరవేర్చుకుంటూ వస్తోందని అక్కడ ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారి వైఖరిని



ఎండగట్టారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల నేడు మహిళలు స్వేచ్ఛ సమానత్వం లోపించిందని ఆవేదన వ్యక్తంచేశారు. డివిజన్ లో ప్రతి గడపకు తిరుగుతూ తిరగ బడదం తరిమి కొడదం కరపత్రాలను పంచి ఇచ్చారు. కార్యక్రమంలో స్టేట్ మహిళా ఉపాధ్యాక్షులు చర్ల పద్మ, డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, నల్లమల సత్యంబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరు రవి, మహిళా కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి పుష్ప, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.









## పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి అమలు చేయాలి: దొండపాటి

కొనిజర్ల, కెరటం న్యూస్

అకాల వర్షాలకు తుఫానులకు చీడ పీడ వల్ల పంటలు దెబ్బతిని నష్టపోతున్న వ్యవసాయ రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు శుక్రవారం కొణిజర్లో డిమాండ్స్ డే సందర్భంగా సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకయ్య రైతు జెండాను ఆవిష్కరించారు సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వ పాలకులు ఎవరిస్తున్నారని వారు ఆరోపించారు మొక్కుబడి పథకాలతో రైతులను మభ్య పెట్టడం దుర్మార్గమని వారు విమర్శించారు భారతదేశ 75% శాతం వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసు అయినా ప్రభుత్వ బడ్జెట్లో 51% కేటాయించాల్సిన నిధులు మీ గాలికి వదిలేసి కాలాన్ని గడిపిస్తూ వ్యవసాయ రంగానికి కాపాడేందుకు వ్యవసాయ సమగ్ర చట్టం తీసుకురావడం ప్రభుత్వాలు విఫలమైనాయని వారు విమర్శించారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ రైతులకు సబ్సిడీలపై ట్రాక్టర్లు పరికరాలు ప్రభుత్వం నుండి ఇవ్వాలని 55 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ రైతుకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం ఇవ్వాలని పంట రుణమాఫీ రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలకి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ నాయకులు స్వర్ణ రమేష్ త 0 డు సోమయ్య తోటపల్లి సీతారాములు కొమ్మినేని వెంకయ్య పందిళ్ళ గోపయ్య అ డప భాస్కర్ రావు పాముల వీరేష్ పొట్ట బత్తిని వెంకట్ శ్రీను మాణిక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హిటాచి మనీ స్పాట్ ఏటీఎం ప్రారంభం

- ప్రారంభించిన వైఎస్ ఎంపీపీ గుగులోత్ రమేష్

బోనకల్, కెరటం న్యూస్

మండల కేంద్రంలోని బిల్లా విశ్వనాధం కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి మనీ స్పాట్ ఏటీఎంను శు క్రవారం ప్రారంభించారు. ఈ మనీ స్పాట్ ఏటీఎంను వైఎస్ ఎంపిపి గుగులోత్ రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు ప్రజలు అందడం సంతోషకరమన్నారు. బోన కల్ మండల కేంద్రం రాగల రోజులలో మరింత అభివృద్ధి చెం దాలని ఆకాంక్షించారు. ప్రజలకు విద్య, వైద్యం, ఇతరత్ర మెరు



గైన సౌకర్యాలు మండల కేంద్రంలో అందుతున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిల్లా విశ్వనా ధం, సిఐటియూ మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు, గుడ్డురి వెంకటేశ్వర్లు, రేగళ్ల వీరయ్య, షేక్ ఖాదర్ బాబు, గుంటి శ్రీను, వత్సవాయి టిడిపి మండల అధ్యక్షులు చిట్టూరి రమేష్, వత్సవాయి గ్రామ మాజీ సర్పంచ్ వడ్లమూడి రాంబాబు, సొసైటి మాజీ ఛైర్మన్ నెల్లూరి శ్రీనివాసరావు, ఎటీఎం యాజమాన్యం కట్టా కిరణ్, సాయి మణికంట, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

వైరా, కెరటం న్యూస్

వైరా నియోజకవర్గ తహసిల్దార్లు,ఎంపీడీవోలు,డిప్యూటీ తహశీల్దార్‌లు, ఆరైలతో శుక్రవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నియోజకవర్గ పరిధిలోని గృహ లక్ష్మి దరఖాస్తులు పై సమీక్ష,మరియు జీవో నెంబర్ 58,59 పట్ల పలు సూచనలు చేశారు.పలు వివరాలు అయన అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమం పలువురు అధికారులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 10 నుండి 17 వరకు
# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- జయప్రదం చేయండి
- సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరిగే ప్రజా ఆందోళన పోరాటాలలో పాల్గొనండి
- సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించిందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతోందని ఆయన విమర్శించారు. ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యాపారవర్గానికి మేలు చేసే పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు, పేద, మధ్య తరగతి ప్రజల బాధలను, సమస్యలను, విధానాలను అమలు పరుస్తూనే, మరోవైపు ప్రమాదకర మతోన్మాద రాజకీయాలను ముందుకు తెస్తోందని తెలిపారు. దీనివలన ప్రజల మధ్య వైషమ్యాలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేర ప్రచార ఆర్భాటాలు తప్ప, ప్రజల దైనందిన, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమవుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 1 నుండి 7వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం దేశవ్యాపిత పోరాటాలను నిర్వహిస్తోందని, ఈ ప్రజా పోరాటాలలో ప్రజలు అత్యధికంగా పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే ఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణలోని ప్రతి పల్లెలో, పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి నుండి విముక్తి, ఆత్మ గౌరవ జీవనం వంటి నినాదాలతో జరిగిన చారిత్రిక పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా వారోత్సవాల పేరు మీద ప్రజలను వివరించాలని కోరారు. మన ప్రాంత ఘనమైన చరిత్రను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. సిపిఎం నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో ప్రజలు విస్తృతంగా పాల్గొని, తమ పూర్వీకుల పోరాట త్యాగాలను స్మరించుకోవాలని, ఆ పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలు ప్రస్తుత ప్రభుత్వాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..

- గత పాలకులు నిర్లక్ష్యం పలితంగా ఎంతో నష్టం
- వీఓఏల సంఘం మండల నాయకులు సుగుణ, వెంకట్రావమ్మ, విజయకుమారి
- బిఆర్ఎస్ కేవీ వీఓఏల సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీఓఏ)ల వేతనాలను రూ.8వేలకు పెంచి తమ సమస్యలను పరిస్కరించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని బిఆర్ఎస్ కేవీ అనుబంధ వీఓఏ ల సంఘం మండల అధ్యక్షులు చప్పిడి సుగుణ, ప్రధాన కార్యదర్శి గడ్డమీది వెంకట్రావమ్మ, కోశాధికారి కొమరబత్తిన విజయకుమారిలు అన్నారు. సోమవారం జలగంనగర్ గల మండలపరిషత్ కార్యాలయలో వీఓఏల మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ 1995 నుండి మహిళా సంఘాలకు సహాయకులుగా పనిచేస్తూ ప్రభుత్వానికి, మహిళలకు మధ్య వారధిలా పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు మమ్ములను ఏ మాత్రం పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ మాత్రం రక్షాబంధన్ కానుకగా మా వేతనాలను పెంచారని ఆయనకు తామందరం కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తెలంగాణ రాక ముందు వరకు కూడా నామమాత్రంగానే మా వేతనాలు ఉన్నాయని అలాంటిది తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 2021లో పెంచారని అన్నారు .దాని ద్వారా అప్పటి నుండి రూ. 6900 ఇస్తున్నారని, తిరగి సీఎం కేసీఆర్ రాఖీ సందర్భంగా రూ.1100 పెంచారని ప్రతి వీఓఏకు ఈ నెల నుండి రూ. 8000 లు ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబందించిన అనేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకవెల్లడంలో తాము కృషి చేస్తున్నామని అన్నారు. ఆదేవిధంగా ప్రభుత్వం వెంటనే యూనిపాం నిధులను అందించాలని, ప్రతి మూడు నెలలకొకసారి అమలవుతున్న రెన్యువల్ విధానాన్ని ఏడాదికి పెంచాలని, జీవితభీమా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు ,సంఘ గౌరవ సలహాదారు హెచ్ వెంకటలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు ఎం, రాధ, సహాయకార్యదర్శి పి. స్రవంతి, ఉపాధ్యక్షులు ఏ.యాకలక్ష్మి, పి.స్వరూప, టి.రేణుక,కే. లక్ష్మి, పి.లక్ష్మి, జి.హేమలత, ఆర్. మమత, బి. పద్మ, కే.సునీత, బి.జ్యోతి,పి. సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీల రాజ్యాధికారం కోసం
# శంఖారావం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సెప్టెంబరు మూడో తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు కొండా లక్ష్మణ్ బాపూజీ సరూర్ నగర్ స్టేడియం ఎల్బీనగర్ హైదరాబాద్ లో జరిగే సభకు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి కుల బంధువులు భారీ ఎత్తున హాజరు కావాలని ఈ సభ ద్వారా పద్మశాలీల ఐక్యత సత్తాను ప్రభుత్వాలకు చాటి చెప్పాలని రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలకు మేమెంతోమావాటా అంత రాజ్యాధికారం కల్పించాలని అధికార విపక్షాలను డిమాండ్ చేశారు. ఈ సభకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కుల బాంధవు లందరూ సకుటుంబ సపరివారంగా విచ్చేసి సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండెం జనార్ధన్ ప్రధాన కార్యదర్శి బండారు శ్రీను యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ శ్రీను విశ్రాంత ఉద్యోగ విభాగం అధ్యక్షులు దుస్స సత్యనారాయణ గారు ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు గారు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాసరావు యువజన విభాగం కోశాధికారి పంతంగి అశోక్ కమర్తపు శ్రీధర్ పెంటివెంకటేశ్వర్లు జివిఆర్ భాను రామకృష్ణ నరసింహారావు పద్మ మిత్ర స్వామి గారు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- శ్యాం సుందర్ నాయక్

కారేపల్లి, కెరటం న్యూస్

మండలంలోని పలు సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాం సుందర్ నాయక్ అన్నారు. గడపగడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల నాయకులు తో కలిసి మండలం లో విస్తృతంగా పర్యటించారు. మాధారం గ్రామంలోని పాఠశాలలో వర్షపు నీరు నిలిచి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులు కు మంచినీటి సదుపాయం లేదని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తెలపగా పాఠశాల మైదానంలో మొరం పోయించేందుకు కృషి చేస్తామని విద్యార్థులకు మంచినీటి సమస్య ఉండడంతో మంచినీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరావు జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ సీనియర్ నాయకుడు తురక నారాయణ మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్ నాయకులు నాగేశ్వరవు విజయ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పలు చోరీ కేసులలో నిందుతుడి అరెస్ట్

- సుమారు రూ.18లక్షల విలువైన బంగారం, వెండి నగలు రికవరీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శుక్రవారం ఉదయం సుమారు 08:30 గంటలకు సీసీఎస్ , ఖమ్మం 3 వ టౌన్ పోలీసులు ప్రకాష్ నగర్ బ్రిడ్జ్ వద్ద వాహనాలు తనిఖీ చేయు చుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులోనికి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్ . వారియర్ తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడి తో పాటు అతడి నుండి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి ఆభరణాల వివరాలు వెల్లడించారు. నిందుతుడు వై.ఎస్.ఆర్ కాలనీ, గన్నవరం మండలం, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అవుల కిరణ్ కుమార్ అలియాస్ రాహుల్, తండ్రిపేరు (లేట్) మాధవయ్య 34 సంవత్సరములు, మున్నూరు కాపు, ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందితుడు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని అపార్ట్మెంట్ లలో తాళం వేసి ఉన్న ఇళ్ళల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లలో దొంగతనాలకు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు నిందుతుడిని పట్టుకొని, చోరీ సొత్తు స్వాధీనం



చేసుకున్న ఖమ్మం సీసీఎస్, ఏ.సి.పి, టి. రవి, ఏసీపీ ఖమ్మం టౌన్ ఎస్.వి. హరిక్రిష్ణ, సి.ఐ లు బి. బాలాజి, బి. బాలక్రిష్ణ, ఖమ్మం 3 ఎస్.హెచ్.ఓ, బి. సత్యనారాయణ, మరియు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించాలి

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్..

**సెప్టెంబరు, 01 ఖమ్మం:** పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని, ప్రజలందరూ స్వచ్ఛంధంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనపు ఏర్పాట్లపై శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, స్ధంబాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలకు మెరుగైన ఏర్పాట్లకై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు.

వినాయకచవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్టించి, నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేందుకు, మండపాల ఏర్పాటుకు గాను పోలీసు, సౌండ్ స్టిమ్, లైటింగ్, తదితర వసతులకై ఆయా మండపాల, ఉత్సవ కమిటీ బాధ్యులు ముందస్తు గానే అనుమతి పొందాల్సి ఉంటుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకై కేవలం మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలన్నారు. నగరంలోని మున్నేరు. ప్రకాష్‌నగర్ రెండు ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం ఉంటుందని, అందుకనుగుణంగా ఆయా ప్రాంతాలకు విగ్రహాలను నిమజ్జనం కొరకు తరలించేందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రూట్‌మ్యాప్ సిద్ధం చేయాలని, పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో పారిశుధ్యం, త్రాగునీరు, లైటింగ్, బారికేడిరగ్, నిమజ్జన ప్లాట్‌ఫామ్స్ క్రేన్స్ తదితర ఏర్పాట్లను నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాలలో గజ ఈతగాళ్ళను సిద్ధం ఉంచాలని, అగ్ని ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని, మత్స్య, అగ్నిమాపక శాఖ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. వినాయక విగ్రహాల మండపాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించకుండా తరచుగా తణిఖీ చేపట్టాలని అదేవిధంగా నిమజ్జన ప్రదేశాలలో సరిపడా లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జనం రోజన 24 గంటల పాటు మద్యం షాపులను పూర్తిగా మూసివేయాలని, ఎక్సైజ్ శాఖాధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని వైద్యశాఖాధికారులకు సూచించారు. ఖమ్మం నగరంతో పాటు వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆయన సూచించారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సహకారంతో మరింత మెరుగైన వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లను చేపడ్తామన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించే విధంగా ప్రోత్సహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ సురేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్‌రావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, డిప్యూటీ డిఎం.అండ్.హెచ్.ఓ డా?సైదులు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయప్రకాష్, ఏసిపిలు గణేష్, రామానుజం, డివిజనల్ పంచాయితీ అదికారి పుల్లారావు, ఖమ్మం, కల్లూరు ఆర్.డి.ఓలు గణేష్, అశోకచక్రవర్తి, ఖమ్మం ఆర్బన్, రూరల్ తహాశీల్దార్లు స్వామి, రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు కన్నం ప్రసన్న కృష్ణ, వినోద్‌లహోటి, దండా జ్యోతి రెడ్డి, డి.జయ్‌కిరణ్, దిలీప్ కుమార్, అల్లిక అంజయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతల అంజని జన్మదిన వేడుకలు

## అంజనికి ఆశీస్సులు అందించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని జన్మదినాన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.అంజని కి బర్త్ డే శు భాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి మెంబర్ రాయల్ నాగేశ్వరరావు, వడ్డే నారాయణ,నాయుడు సత్య, నూతి సత్యనారాయణ,బట్టి విక్రమార్క గారి పిఏ తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు పుచ్చకాయల వీరభద్రం బుల్లెట్ బాబు,బానోతు బాలాజీ గాలి బాలాజీ బోయిన వేణు దేవరకొండ రాజీవ్ గాంధీ కల్తీ వెంకట్ గడ్డం శ్రీనివాస్ కురవ విజయ్ పాల్గొన్నారు.



# అగ్నివీర్ రిక్రూట్మెంట్ సరళిని పరిశీలించిన కలెక్టర్

**సెప్టెంబరు, 01 ఖమ్మం:**

జిల్లాలో ఆరు రోజుల పాటు నిర్వహించే అగ్నివీర్ రిక్రూట్మెంట్‌లో భాగంగా హాజరైన అభ్యర్థులకు నిర్వహించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ వీపీ.గౌతమ్ శుక్రవారం తెల్లవారుజామున సందర్శించి ఏర్పాట్లను, అభ్యర్థుల ఫిట్నెస్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మీ కల్నల్ కిట్స్ కె దాస్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి అర్బన్ తహాశీల్దారు స్వామి ఉన్నారు.

# ప్రజాప్రతినిధుల వాహనాలు ప్రారంభం

- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ వీపీ.గౌతమ్

**సెప్టెంబరు, 01 ఖమ్మం-కెరటం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదులో అత్యంత్య ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు జిల్లా నుండి వెలుతున్న ప్రజా ప్రతినిధుల వాహనాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం హైద్రాబాదు నగరంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు వెలుతున్న ప్రజాప్రతినిధుల వాహనాలను జిల్లా పరిషత్ ఆవరణలో వారు జెండా ఊపి ప్రారంభించారు.